'శైలి ప్రచురణలు' మీ ప్రగతికి సోపానాలు...!

# ఫ్రెండ్‌షిప్ డైరీ

## స్నేహం చెయ్యడం ఎలా...?



A GOOD BOOK IS A GOOD FRIEND

B.అనసూయ

# ఫ్రెండ్‌షిప్ డైరీ

శ్రీమతి బొలిశెట్టి అనసూయ

# ఫ్రెండ్‌షిప్ డైరీ

## స్నేహానికి నా కవితాంజలి

దారులు రెండైనా భావాలు ఒకటిగా
బంధాలు ఎన్నున్నా స్నేహమే పవిత్రభావనగా
అభిమానం, అనుబంధం పెంచుకుంటూ
కష్టాలు.. సుఖాలు పంచుకుంటూ సాగేదే స్నేహబంధం !!

నీ స్నేహంలోనే ఋతువులన్నీ చూశా
వసంతం చిగురులు, శరశ్చంద్రికల
వెన్నెల మల్లెల హారాలు, హేమంతపు
మంచు తుంపరలు, శిశిరంలోరాలిన
ఆకులు, గ్రీష్మాన్ని మాత్రం చేరనీకు నేస్తం
స్నేహకు సుమంవాడి పోతుంది...!!

స్నేహానికి రూపం నీవు, నేస్తానికి అర్థం నీవు
పేరులేని బంధంనీవు ప్రేమనిండిన హృదయం నీవు
చెలిమిగా వచ్చి, కలిమిగా మారి
కలను మేల్కొలిపి కవిగా చేసిన నేస్తమా
కలకాలం కమ్మని కలగా నిలిచిపో....!!

నా మనసు ఓ చిన్ని జ్ఞాపకాలవల...
పసితనంతో అల్లుకున్న ఊహల రంగులకల
వేధనతో నిండిన కన్నీటి అల
బాధను అనుభవించే ఓర్పు నేర్పూ లేని
ఆ చిన్న హృదయం పరుగెడుతుంది నేస్తం నీ కోసం...!
నీ చెంతకు చేర్చుకో...మమతాను రాగాలతో ఆదుకో...
నీ గుండెల్లోపదిలంగా దాచుకో...
కంటికి రెప్పలాగ కాపాడుకో..
నీ కన్నుల్లో నా ప్రతిరూపాన్ని నిలుపుకో...
బ్రతుకుతాపదిలాంగాదాచుకో....
అని నీకు చెప్పాలని...నీ జీవితాన్ని నీకు అర్పించాలని
ఆ చిన్న హృదయం పరుగెడుతుంది నేస్తం నీ కోసం...!!

కుశలమా నేస్తమా...క్షేమమా నా ప్రాణమా
ఈ సమాల సుగంధం మనస్నేహలతలో
పరిమళించునోయి నేస్తమా...
ఈ ప్రకృతి అందం మన చెలిమి వనంలో
శోభించునోయి నా ప్రాణమా...!

ఈ కుసుమాలసారం మనస్నేహలతలో
నిండి ఉన్న దోయి నేస్తమా....!
ఈ జగము రహస్యం మన చెలిమి వనంలో
దాగి ఉన్న దోయి నా ప్రాణమా....!
మనస్నేహదీపం విశ్వమంతా వెలగాలి
ఎద ఎదకు చెలిమికాంతిని ఆ వెలుగుఇవ్వాలి
ఆ వెలుగుబాటలో జగతి స్నేహబాట నడవాలి
ఆ స్నేహబాటలో మానవ ప్రగతి రథం సాగాలి

నేస్తం...!
నిన్ననే జరిగిన మన పరిచయం మొన్నటిలోకి మారింది
కనుల ముందే కదిలిన చిత్రం
నిన్నటి తీపి గురుతై మిగిలింది
కలలు కన్న రేపు నేడై కరుగుతుంది
రోజులు మరుగుతున్నాయి. క్షణాలు ఆవిర్లవుతున్నాయి
కదిలేకాలం కనుమరుగవుతుంది...అయినా....?
నిష్కల్మషమైన మన పరిచయం మాత్రం
సదా నిత్య నూతనం – చిర స్మరణీయం....!!

శశిరపు రాత్రి వెన్నెలలో ఆనందహేతువై
సంతోషసాగరంలో విహరిస్తూ
ప్రపంచమంతటా నీ సంతోషాన్ని వెదజల్లుతూ....
వికసించిన గులాబీపై స్నేహాకర్షణ కొద్దీ...
దివి నుండి రాలిన హిమ బిందువు
మరింత శోభను చేకూరుస్తుంది....!
సూర్యోదయాన ఉషాకిరణాలు
ఆ లేత పడుచు గులాబీ హృదయాలను స్పర్శించగా...
ఆ స్పర్శతో పులకరించేటట్లుగా గులాబీ వికశించినవ్వి,
సుగంధ పరిమళాలను వెదజల్లుతుంది...!
స్నేహకాంక్షతో పరిపూర్ణమై వికశించి
రెండు నిండు మనసుల మధ్య ఏర్పడిన బంధము
స్నేహానికి ఓ సరిక్రొత్త నిర్వచనాన్ని కాంక్షిస్తుంది....!!

ఉషోదయం ఉద్భవించే తీరాన నీవు ఉదయించావో...
జాబిలమ్మ తీరాన నీవు జన్మించావో...
ఏ తీరాన నీవు ఉదయించావో
స్నేహమనే నాదరికి వచ్చి చేరావు...!

నా చుట్టూ మునుపు లేని వెలుగుని నింపి
నును వెచ్చని నీ స్నేహమనే వేడిని పంచావు...!
ఏమి కాని నన్ను నీ కలువకంట నిలుపుకుని
మృధుమధురమైన మనస్సున ప్రతిష్ఠించుకుని.
నేస్తం అనేపదవిని నాకు ఇచ్చి గౌరవించావు...!
ఇన్ని ఇచ్చిన నీకు...అన్నీ వున్నా ఏమి లేని నేను
నీకు ఏమివ్వగలను....?
నా మదిలో దాగిఉన్న స్నేహాన్ని తప్ప.....!!

మారిపోయే లోకంలో నను మర్చిపోకు నేస్తమా...!
చిరునవ్వుల స్వప్నమా...చెరగని కావ్యమా....!
ఎదగాలి మన స్నేహం....ప్రతి దినం...
పొందాలి మనందానిలోని మాధుర్యం....!
కారాదు మన స్నేహం స్వప్నం లాక్షణికం....
కావాలి మన స్నేహం ముందు తరాలకు ఆదర్శం....!
అప్పుడే కదా.... మన స్నేహానికి అసలు సిసలు అర్థం....!!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Friendship+Diary**

* * *